# బెట్

## ఈ వారం శృంగారకథ

గులాబీ మొక్కకున్న ఎండిన ఆకుల్ని తీస్తున్న జయ మెల్లిగా గేటు తీసుకుని వస్తున్న రావుని గమనించలేదు.

చక్కగా పెరిగిన వూల తోట... రకరకాల వూల గుభాళింపుల మధ్య వన కన్యలా మెరిసిపోతున్న జయను కళ్ళార్పకుండా చూస్తుండిపోయాడు రావు. నీలి నీలి వ్రూలున్న తెల్లని చీర... శదులుగా వేసుకున్న జడలో స్థానం నంపాదించినందుకు మురిసిపోతున్న తెల్ల గులాబీ... వెలుగుతున్న నూర్య బింబంలా నుదుట మెరుస్తున్న పెద్ద బొట్టు అమాయకత నిండిన ముఖంలో అల్లరిగా గంతులేసే చేవ పిల్లల్లాంటి కళ్ళు. ఓహ్ ఏమి అందం. ఇదంతా తన న్వంతం. ఇవాళే దొరికింది ఏకాంతం... కవితా ధోరణిలో అనుకుంటూ మురిసిపోతున్నాడు రావు.

వంగి వున్న జయలోని వంపులు న్పష్టంగా కన్పిస్తూ వెర్రెక్కిస్తున్నాయ్. గాలికి ఎగురుతున్న నీలి వూల పైట కొంగు గ్రీన్ సిగ్నల్ యిస్తున్నట్లుగా అన్పించి వెనకనుంచి వచ్చి ఆవేశంగా వాటేసుకున్నాడు రావు.

ఊహించని ఈ హఠాత్పరిణామానికి ఉలిక్కిపడుతూ అతని కభిముఖంగా తిరిగిన ఆమె ముఖంలో క్షణం సేపు తొంగి చూసిన భయం... ఆశ్చర్యంతో గంతులు మాని నిశ్చలంగా నిలచిపోయిన మీన నేత్రాలు... వణుకుతున్న అధర నుధాభాండాలు రావుని మరింత పిచ్చివాడ్ని చేసాయ్.

"జయా" మత్తుగా అంటూ మరింత గట్టిగా హత్తుకుంటూ పెదాలపై తీపి ముద్ర వేసాడు.

"ఛీ... ఏమిటిది? వేళాపాళా లేకుండా...." చిరు కోపంతో అతని కౌగిలిని విడిపించుకుంది జయ.

"అయినా యిదేమిటి? మీరు ఆఫీనుకు వెళ్ళలేదా?

"లేదోయ్... అమ్మా అక్కయ్యలను బస్సెక్కించి ఆఫీనుకు శలవు పడేసి... తిన్నగా దేవిగారి సాన్నిధ్యానికి వచ్చేసాను."

"ఏం... ఎందుకు?" చిలిపిగా అడిగింది జయ.

"అదుగో... అందుకే నాకు మండుద్ది. ప్రశాంతమైన వాతావరణం. పిచ్చెక్కించే ప్రియురాలి అందం."

"ప్రియురాలా? అదెవరు? నవ్వుతూ అడిగింది జయ.

"గాభరావడకు నువ్వేలేవోయ్... పెళ్ళాం అంటే ప్రాన కుదరదని ప్రియురాలన్నాను... అయినా నాకు పెళ్ళామయినా ప్రియురాలైనా నువ్వేగా!

"చాల్లెండి... అందుకని శలవు పెట్టి వచ్చేసారా? ఎవరైనా వింటే నవ్విపోతారు. ఇంకా మనమేం చిన్నపిల్లలమా! పెళ్ళయి పదేళ్ళవుతుంది. కాస్తంత ఏకాంతం దొరికిందని ఆఫీనుకు శలవుపెట్టి వస్తారా ? ఛీ... ఛీ.... సిగ్గనిపించడం లేదూ..." మొహం... అదోలాపెట్టి అంది జయ.

"అవున్లే... నా ఖర్మానికి ఓ పల్లెటూరి మొద్దను కట్టుకున్నందుకు నాకు సిగ్గు అన్పించాల్సిందే. ఇన్నాళ్ళు రణగొణ ధ్వనుల మధ్య ప్రశాంతత అంటే ఏమిటో అర్థం మర్చిపోయి గడిపాం. ఇవ్వుడు మన మీ కొత్త యింటికి వచ్చాక ఈ వారం రోజులు చుట్టాలు పక్కాలతో గడచి పోయింది. ఇవాళ ఎవ్వరూ ఇంట్లో లేరు నువ్వూ నేను తప్ప... ఈ మధురానుభూతిని... ఏకాంతాన్ని ఎంజాయ్ చెద్దామని శలవు పెట్టి నేను వస్తే నంతోషించాల్సింది పోయి.... సిగ్గు ఎగ్గులంటూ ఎద్దేవా చేస్తావా... చిరు కోపంతో లోపలికి వెళ్ళిపోయాడు రావు.

రావు కొంచెం భావుకుడు. కోయిల న్వరాలు... గాలి వూసులు... కదిలే ఆకుల చిరు చవ్వుళ్ళలో అందాల్ని చవి చూస్తూ ఆనందాన్ని పొందగల రన హృదయుడు. అందుకే ఆఫీను వాళ్ళిచ్చిన లోన్‌తో సిటీకి కాస్తంత దూరమయినా ప్రశాంతంగా వుంటుందని సిటీకి షుమారు యిరవై కిలోమీటర్ల దూరంలో ఓ చిన్ని యిల్లు కట్టుకున్నాడు. ఇంటి స్థలం కంటే ఎక్కువ ఉంది ఖాళీ స్థలం. అందులో రకరకాల వూల మొక్కలు వెయ్యించి ఓ నందన వనంలా తయారు చేసాడు. ఇంతవరకు తల్లి అనారోగ్యం వల్ల... సిటీకి దూరం అన్న కారణాల వల్ల సిటీలోనే అద్దె యింట్లో గడుపుతూ వచ్చారు. వారం క్రిందటే కొత్త యింట్లో గృహ ప్రవేశం చేసారు. "ఒరేయ్ నేను నుమతితో పాటు ఊరెళ్తాను... ఓ పదిరోజులు గడిపి వస్తాను" అని తల్లి అక్కయ్యతో ప్రయాణం కట్టడం కొత్తయింట్లోకి వచ్చి వారం తిరక్కుండానే ఖచ్చితమైన ఏకాంతం దొరికిపోయింది. మరి ఆ భావుకుడి మనను ఊరకలు వెయ్యడంతో పెద్ద ఆశ్చర్యమేముంది?

"దొరగారికి కోపం వచ్చినట్టుంది" కొంటెగా నవ్వుతూ కాఫీ అందించింది జయ

"నాకెందుకు కోపం.... బుద్ధిలేక అనవసరంగా శలవు పెట్టి వచ్చేను" ఉక్రనుగా అన్నాడు రావు.

"అవునుకదా! కాఫీ త్రాగేసి బుద్ధిగా ఆఫీనుకెళ్ళిపొండి... సాయింకాలం మాత్రం తొందరగా వచ్చేయ్యండీ.

"రాను. సాయంకాలమే కాదు.... అసలు నాలుగయిదు రోజులు యిల్లే చేరను"

"శుభం... ఆ పని చేద్దురూ నాకు హాయిగా ప్రశాంతంగా వుంటుంది" కొంటెగా నవ్వుతూ కాళీ కప్పందుకుని వెళ్ళబోయింది జయ.

"ఏమన్నావ్" గబ గబా... లేచి పైట పట్టుకు లాగాడు రావు.

విసురుగా... గిర్రున వచ్చి అతని గుండెల మీద పడిందామె.

"అబ్బ చేతిలో కవ్వుందండీ"

# తొత్తడి గణపతి రావు

"ఏమున్నా సరే... యింక నిన్ను క్షమించేది లేదు" గట్టిగా హత్తుకున్నాడు రావు. కప్పులు జారి క్రింద పడింది.

"అమ్మో బంగారం లాంటి కప్పు"

"పోతే పోనీ..."

"తలుపులన్నీ తీసే వున్నాయ్."

"గేటుకు తాళం తీసి వున్నాయ్."


"ఇది పగలండీ."

"కావచ్చు... చూడు నేను క్షణంలో దీన్ని రాత్రిగా మార్చేస్తాను"

అంతే... పట్టపగలు... రాత్రిగా మారిపోయింది.

*********

"హలో డార్లింగ్ ఏం చేస్తున్నావ్" కళ్ళు నులుముకుంటూ మంచం మీద లేచి కిచెన్‌లో అడుగు పెట్టాడు రావు.



"మహానుభావా! అప్పుడే లేచారా... కాసేపు పడుకోలేకపోయారా... ఓ ప్రక్క సూర్య భగవానుడు నిప్పులు చెరుగుతున్నా ఈ పగలు మీకు రాత్రే గదా! ఇప్పుడే... సాయంకాలం గాదు... ఇదీ రాత్రే... పడుకోండి" చిరు కోపంతో స్టౌ మీద కాఫీ నీళ్ళు పెడుతూ అంది జయ.

"వాట్ డార్లింగ్ యిది సాయంకాలమా! క్షణంలో నా మహేంద్రజాలంతో దీన్ని వెన్నెల రాత్రిగా మార్చేయ్యనా..."

"ఆ... పనిలో పనిగా ఆ రుబ్బురోలు పాత్రాన్నో... ఆ మూలనున్న వాటర్ డ్రమ్మునో... మీ పెళ్ళాంగానో... ప్రియురాలిగానో... మార్చుకోండి... నాకేం అభ్యంతరం లేదు.

"యూ నాటీ" బుగ్గ మీద చిటికేశాడు రావు.

*******

సాయంత్రం... 5.30 అయింది.

"ఏమిండీ... ఏదైనా సినిమాకు వెళ్దామండి"

"ఇప్పుడేం సినిమానోయ్... దొరక్క... దొరక్క... దొరికిన ఏకాంతం.

"చాల్లెండి... ఇంకో వారం రోజుల వరకు రోజూ ఏకాంతమే. అయినా అసలు.... ఇలాంటి సమయాల్లోనే సినిమాలు, షికార్లు కొత్త అనుభూతుల్ని రేపుతాయ్."

"వ్వా" అనుభూతుల గురించి తమరు మాట్లాడుతున్నారా? అయితే యివాళ తప్పకుండా సినిమా చూడాల్సిందే.

"హమ్మయ్య" అనుకుంది జయ. జయకో సినిమా చూడాలనే తపనకంటే... ఏకాంతం అనే పేరుతో రావు చూపిస్తున్న పిచ్చి ప్రేమను భరించలేక పోతుంది. దానికి కాస్త బ్రేక్ వెయ్యాలనే దృష్టితోనే సినిమా ప్రోగ్రాం పెట్టింది. సినిమా హాలు కాస్తంత దూరమే కనక ఎంతకు బండి మీద వెళ్ళొచ్చినా యిల్లు చేరేసరికి పదవుతుంది.

భోజనాలు అవీ ముగించి ప్రక్క చేరేసరికి పదకొండు. నిద్రవస్తుందన్న నెపంతో ఇవాళ్టికి రెప్ప తీసుకోవచ్చు అన్నది జయ ఊహ.

**********

"మీ ఆడవాళ్ళకసలు కృతజ్ఞత అనేదే ఉండదోయ్" నిద్రొస్తుందండీ అని అటు తిరిగి పడుకున్న జయనుద్దేశించి అన్నాడు రావు.

"నీకిష్టమైన హోటల్లో టిఫిన్ యిప్పించాను... మంచి సినిమా చూపించాను. డ్రైవర్లా సినిమాకు తీసుకెళ్ళి కాలు క్రింద పెట్టనివ్వకుండా యింటికి చేర్చాను. అయినా కృతజ్ఞత వుందా?"

"అయ్యోమర్చిపోయానండీ" గబుక్కున రావు వైపు తిరిగి అతనికి జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి... గాఢంగా పెదాల మీద ముద్దు పెట్టుకుంటూ "సారీ యింతకంటే మాత్రం ఎక్కువ కృతజ్ఞత చెప్పుకోలేను" అంటూ మళ్ళీ అటు తిరిగి పడుకుంది.

రావుకు చురుక్కుమంది. అంటే ఏమిటి? తనే వెంపర్లాడిపోతున్నాడనా? చాలా రోజులకు దొరికిన ఏకాంతం... కొత్త యిల్లు... ప్రశాంత వాతావరణం... అన్నీ ఎన్నో తీపి కలలు కంటే... ఏమీ పట్టనట్టు నిద్ర ముంచుకొస్తుందని అటు తిరిగి పడుకోవడంతో తన ఉద్దేశమేమిటి? అసలెప్పుడూ యింతే... తనే కొంగు పట్టుకు.. చుట్టూ తిరగాలి. ఊరించి... ఊరించి యింకా ఏడిపిస్తే బావుండదని దయతల్చినట్టు దగ్గరవుతుంది. ఎలాగైనా కొంచెం పొగరు,గర్వం పెరిగిపోయ్యాయ్... పెరగవూ... ఓనమాలు రాని పల్లెటూరి మొద్దుని తీసుకొచ్చి అ ఆలు దిద్దించి ఆధునికంగా తీర్చిదిద్దాడు తను. ఎన్నో అవకాశాలు కాళ్ళ దగ్గరకు వచ్చినా పవిత్రతా... పాడు అని మడిగట్టుకుంటూ శ్రీరామచంద్రుడిలా పెళ్ళాం కొంగు మాత్రమే పట్టుకు తిరుగుతున్నాడతను. అందుకే ఆవిడకంత గర్వం.

"జయా! అయితే నీ ఉద్దేశ్యం ఏమిటి? నీకేగాని నాకు నిద్ర రావడంలేదనా? చూడబోతే నా అవసరం నాకేగాని నా అవసరం నీకు లేదన్నట్లుగా వుంది నీ ప్రవర్తన"

రావులోని సీరియస్‌నెస్ గమనించలేదు జయ. ఎప్పుడూ విసిరే వలలానే వల విసురుతున్నాడు. దొరక్కూడదు. అసలే కళ్ళంతా నొప్పులుగా వున్నాయనుకుంటూ "మీరన్నది నూటికి నూరుపాళ్ళు నిజం... నా అవసరం లేకుండా మీరు అరక్షణమైనా ఆగగలరా మహాశయా! అంతెందుకు? బెట్ చేస్తున్నా... ఈ రాత్రి మాట్లాడకుండా పడుకోండి చూద్దాం."

"ఓహో... నీకంత పొగరు తలకెక్కిందన్న మాట. అయితే విను మళ్ళీ నీ పొగరు తగ్గి



ఎయిడ్స్ వ్యాధి 'ప్లేగ్' వ్యాధి లాంటిదే. దీనికి దూరంగా వుండే మనిషి పులిలా బ్రతుకుతాడు లేదా ఎలుకలా చస్తాడు.

— అమృతాసింగ్

నా కాళ్ళమీద పడేంత వరకు నేను నిన్ను ముట్టుకోను. యిదే నా బెట్" రావులోని పురుషహంకారం బుసలు కొట్టింది. అప్పటికి గాని పరిస్థితి చెయ్యి దాటటం తను గుర్తింటలేకపోయిందే అన్న విషయం జయకు అర్థం కాలేదు. "ఏమండీ " నెమ్మదిగా పిలుస్తూ అతని గుండెల మీద చెయ్యి వేసింది.

విసురుగా తోసేసాడు రావు. అతని మూడ్ మారిపోయింది. ఆఫ్టరాల్ ఓ ఆడదాని ముందు తను ఓడిపోయాడు. అందం ఆకర్షణ.... అన్ని విధాల తనకంటే అధిక స్థానంలో ఉన్న భర్తను చూసి భార్య మురిసిపోవాలి. అలాంటి వాడు ఏది కోరితే అది క్షణాలు మీద అమర్చి అతను అడిగిన క్షణం అతని చేతుల్లో వాలిపోవాలి. అలాంటిది ఊరిస్తూ ఉడికిస్తూ నేను లేకపోతే క్షణం బ్రతకలేవురా బచ్చా అన్నట్టు ప్రవర్తిస్తుందా? చూస్తాను. నేను చూస్తాను. ఎంతవరకు నా అవసరం లేకుండా వుంటుందో నేనూ చూస్తాను. వారం రోజుల ఏకాంతం. పంతాలు పట్టింపుల మధ్య ఏ ప్రత్యేకతా లేకుండా గడిచి పోయింది. మొదటి రెండు రోజులు రావుని బ్రతిమాలి మామూలు మనిషిని చెయ్యాలనుకున్నా అతను బెట్టు చూపి విదిలించి మాట్లాడేసరికి జయ అభిమానం దెబ్బతింది. ఎంత ఆడదయితే మాత్రం తనకు మాత్రం మననుండదా? ఒక్కసారికి ఒంట్లో కాస్త బడలికగా ఉండి అతను కోరినదాన్ని గాదన్నంత మాత్రాన అంత కోపమా? అతను కోరినప్పుడల్లా తనకిష్టమున్నా లేకపోయినా అతని కోర్కెలు తీర్చాలంటే... తనకు ఓ బొమ్మకు తేడా ఏమన్నా వుంటుందా? తనో బొమ్మ కాదే... మనిషి. జయలోనూ పంతం చోటు చేసుకుంది. రోజులు గడుస్తున్నాయ్. ఇద్దరూ పరిచయమున్న వ్యక్తుల్లా ప్రవర్తిస్తున్నారే తప్ప భార్యా భర్తల్లా కాదు. ఏదో మొదటి రెండు రోజులు మొగమాటానికి బ్రతిమాలినట్టు నటించిందే తప్ప తర్వాత యిన్ని రోజులయింది ఒక్క మాటయినా అందా? ఎందుకంటుంది? బెట్ చేసిందిగా... తన అవసరం లేకుండానేను ఉండలేనని అది నెగ్గించుకోవాలని పంతం. ఆడదానికే అంత పంతం, పౌరుషం ఉంటే.... మగాడ్ని నాకేం? అనుకున్నాడు రావు.

ఆడదాన్నేగా ఈ అలుసు. పైగా సరదాగా అన్న బెట్ అన్నమాట పట్టుకుని సాగదీసి మరీ సాధిస్తున్నారు. ఓ ప్రక్క అభిమానపడుతూనే మరో ప్రక్క కంట నీరు పెట్టుకుంటుంది జయ.

రోజులు గడుస్తున్నాయ్. రావులోని పట్టుదల... పంతం లోపల దాచుకోవడం కష్టమనిపించింది. అది బాధగా మారి గుండెల్ని బరువెక్కిస్తోంది. అందుకే తన కొలీగ్ నిరంజనంతో వెళ్ళబోసుకున్నాడు.

"చూడు బ్రదర్ ఆడదాన్ని మరీ అందలం ఎక్కించి అపురూపంగా చూస్తే

నెత్తికెక్కుతుంది. నువ్వే నా ప్రాణం. నువ్వు లేనిదే ఒక్క క్షణం కూడా బ్రతకలేనన్నట్లు ప్రేమ కురిపిస్తే దాన్ని గుర్తించదు నరికదా దాన్ని పిచ్చిగా తలచి నేను లేకపోతే బ్రతకలేడు పిచ్చాడు అని చులకనగా చూస్తుంది.

"అలాగే అన్పిస్తుంది. కాని... యిప్పుడేం చెయ్యను యిన్నాళ్ళు అలుసిచ్చాను."

"ఇప్పటికయినా మించిపోయింది లేదు. నువ్వు లేకపోయినా నేను హాయిగా బ్రతగ్గలను... నీ అవునరం నాకున్న దానికంటే... నా అవునరమే నీకెక్కువ అన్నట్లు నువ్వు ప్రవర్తించాలి. నీకేమిటయ్యా మగాడివి. మగాడిలా ప్రవర్తించు ఇలారా... " అంటూ దగ్గరా పిలిచిమంత్రం ఉపదేశించినట్లుగా చెవిలో ఏదో చెప్పాడు.

"నిరంజనం తప్పు కదూ!"

"తప్పేమిటోయ్ నువ్వు మగాడివి... మగాడికివేవీ తప్పులు కావు"

*******

మరో వారం గడిచింది.

సాయంకాలం ఆఫీసు నుండి వచ్చినప్పట్నుంచి గమనిస్తున్నాడు రావు. జయలో ప్రత్యేకత కన్పిస్తుంది. నీలి పూలున్న తనకిష్టమైన తెల్ల చీర కట్టుకుంది. వదులుగా వేసుకున్న జడలో గులాబీ తురుముకుంది. చూపుల్లో వేడి... పెదాల్లో వణుకు. మాటల్లో ఏవో కొత్త కొత్త అర్థాలు.

"ఊ. వలవేస్తుంది. పడిపోకూడదు" గట్టిగా అనుకున్నాడు రావు.

రాత్రి భోజనాలు ముగిసాయ్. ప్రక్క మీదికి చేరి నవల చదువుకుంటున్నాడు రావు. వంటయింటి పనులు త్వర త్వరగా ముగించుకుని పాలగ్లాసుతో... సిగ్గు దొంతరలతో అపర రతీదేవిలా ప్రత్యక్షమయింది జయ. ఎప్పుడూ లేనిది ఈ పాల భాగోతం ఏమిటి? అంటే జయ ఓడిపోంది... ఓటమిని ఒప్పుకోవడానికి సిద్ధపడుతుందన్న మాట.

"పాలు తీసుకోండి" గ్లాసందించింది.

పైట జారింది. రావుకు తెలుసు అది కావాలని చేసిన పనే అని. చూపు పాల గ్లాసుపై నిలవడానికి చాలా ప్రయాసపడుతున్నాడు.

"నా మీద యింకా కోపం తగ్గలేదా!" అతని చేతిలోని గ్లాసందుకుంటూ అడిగింది జయ.

మాట్లాడలేదు రావు.

"ఓడిపోయాను. నేను ఓడిపోయాను" అతన్ని చుట్టుకుంటూ అంది జయ.

కొంచెం బెట్టు చెయ్యాలనే తలపు వచ్చినా మళ్ళీ ఏమైన బెడిసికొడితే తట్టుకో గలిగే శక్తి లేనట్లు అన్పించింది రావుకు. అందుకే ఇంకేం బెట్టు చెయ్యకుండా దగ్గరికి తీసుకున్నాడు రావు. పదమూరు పదహేను రోజులు ఎడబాటు



ఎయిడ్స్ వ్యాధికి ఇంకా ట్రీట్ మెంట్ కను గొనబడలేదు. ట్రీట్ మెంట్ లేని ఎయిడ్స్ ప్రళ యంలా ప్రపంచంలో దూసుకుపోతుంది.

— నీలవ్

దాచుకున్న ఆత్రం. పొంగుతున్న అభిమానం... ఉరకలు వేస్తున్న ఉత్సాహం పెనవేసుకున్నాయ్. కాలాన్ని స్తంభింపజేశాయ్. అడ్డువడ్డ అనుమాన మేఘాలు కరిగి ప్రేమ వర్షం కురిసింది.

"సారీ... జయా! చిన్న 'బెట్' కోసం నిన్ను కష్టపెట్టాను. ఇప్పుడు నేను గెలిచినా గెలిచానన్న గర్వం లేదు. నిన్ను కష్టపెట్టానన్న బాధ తప్ప. సారీ..."

"మీరేం అనుకోనంటే ఓ మాట."

"ఏమిటో చెప్పు."

"మీరు చాలా మంచివారు. కాని మీలోనూ ఏదోమూల పురుషహంకారం దాగి వుంది. మగాడ్ని నేను చెప్పినట్లు ఆడది వినాలి. నేను కోరినపుడు దగ్గరవ్వాలి అనే అహం వుంది.

"అందుకే సారీ చెప్పాగా"

"మీరు గెలిచానన్న ఉత్సాహంతో చెప్పారు కాని ఓడిపోయినా యింత ఉత్సాహంగా చెప్పగలరా!"

"తప్పకుండా"

"అయితే మీరు గెలవలేదు. గెలిచింది నేనే.. న్యాయంగా నేనే గెలిచాను"

"అదేలా"

"నేను మిమ్మల్ని బ్రతిమాలి మీకు క్షమాపణ చెప్పేంత వరకు మీరు నన్ను తాకనన్నారు.

అదీ బెట్... ఇది మనమధ్య అని మర్చిపోండి ఓ పురుషుడికీ స్త్రీకి మధ్య జరిగిన బెట్ అని గుర్తుంచుకోండి. అలాంటప్పుడు ఆ పురుషుడు స్త్రీని గురించి ఆలోచించకుండా ఏ స్త్రీని పొందకుండా వుంటే గెలిచినట్టే... కాని... మీరు... స్త్రీ పొందు వరకు వెళ్ళకపోయినా... మరో రెండు రోజులు మననంతా వేసాగితే అంత వరకూ వెళ్ళేవారే. మిమ్మల్ని నేను గమనిస్తున్నాను. మరో రెండు రోజులు నేనాగితే బెట్ పూర్తిగా గెలిచేదాన్నేమో తెలియదుకాని జీవితంలో పూర్తిగా ఓడిపోయేదాన్ని. అందుకనే బెట్ ఓడిపోయినా ఫరవాలేదు. జీవితంలో ఓడిపోకూడదనుకున్నాను." తలవంచుకుని చెబుతుంది జయ.

అవును. నిరంజనం సలహాతో... నీ అవునరం నాకు లేదు. నేను మగాడ్ని అనే అహంకారంతో ప్రవర్తించాడు తను.

"సారీ జయా! వెరీ సారీ... పురుషహంకారంతో ప్రవర్తించాను. ఆడది మగాడికి లొంగి వుండాలనే అహంకారమే అన్ని అనర్థాలకు కారణం అవుతుంది. బెట్ చేస్తున్నా... ఇవాల్టి నుంచి ఆ అహంకారాన్ని వదులుకుంటున్నాను.